పేదలందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ

గోరంట్ల: అర్హతే ప్రామాణికంగా ప్రతి నిరు పేదకూ సంక్షేమ పథకాలు వర్తింపజేసినట్లు ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని మల్లాపల్లి పంచాయతీలోని బూగానిపల్లి, బూగానిపల్లి తండా, కొత్తపల్లి, మోట్రాపల్లి, కళ్లగేరి తండాలో సర్పంచు శివానంద ఆధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం, జగనన్నే మా నమ్మకం కార్యక్రమం జరిగింది. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం పేదల సంక్షేమానికి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటయ్యాక, కులమత రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి నిరుపేదకూ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ హయాంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకు, జన్మభూమి కమిటీ సభ్యులు చెప్పిన వారికే అందాయన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మహాత్మాగాంధీ కలలుగన్న గ్రామ స్వారాజ్యమే ధ్యేయంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హులను గుర్తించి, వారి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందించారన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధికోసం నిరంతరం శ్రమిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి పదికాలాల పాటు ముఖ్యమంత్రిగా కొనసాగాలన్నారు. కార్యక్రమంలో జిల్లా సహకార బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి , మండల ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు డాక్టర్ బాషా, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, నాయకులు మల్లికార్జున, హుసేన్, సత్యమయ్య, శ్రీకాంత్‌రెడ్డి, వేమారెడ్డి, రవీంద్రారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.


బూగానిపల్లిలో సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరనారాయణ



మెగా రక్తదాన శిబిరం రేపు

హిందూపురం: వైఎస్సార్‌సీపీ హిందూపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్సీ మహమ్మద్‌ఇక్బాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని 26వ తేదీ మెగా రక్తదాన శిబిరంతోపాటు సేవా కార్యక్రమాలు చేపడుతున్న పార్టీ నాయకులు సోమవారం తెలిపారు. స్థానిక బీపీఎల్ షోరూం వద్ద ఉదయం 9.30గంటలకు రక్తదాన శిబిరం ప్రారంభిస్తామని, పార్టీ నాయకులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొని రక్తదానంతో మరొకరికి ప్రాణదాతలు కావాలని కోరారు. మరింత సమాచారం కోసం 8386866866 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

క్లుప్తంగా

ఎన్ఎస్ఎస్ శిబిరం ప్రారంభం


మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ డీన్ మురళీకృష్ణ

మడకశిరరూరల్: ఆర్ అనంతపురంలో సోమవారం వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థుల ఎన్ఎస్ఎస్ క్యాంపును కళాశాల అసోసియేట్ ఇన్‌చార్జ్ డీన్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుకెళ్లాలన్నారు. గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టి గ్రామాభివృద్ధికి సహకారం అందించాలన్నారు. అనంతరం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో శ్రమదానం చేశారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ హేమకుమార్, సర్పంచ్ రామాంజినమ్మ, పీఓ శ్రీనివాసరావు, హెచ్ఎం భూతన్న, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గోరంట్ల: వడిగేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని బోయిలపల్లి, బీఎన్ తండా, బత్తలపల్లి తండా, గొల్లపల్లి గ్రామల్లో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహిస్తున్నట్లు పార్టీ మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, ఎంపీడీఓ రఘునాథగుప్త తెలిపారు. కార్యక్రమం ఎమ్మెల్యే శంకరనారాయణ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు. ఉదయం ఏడు గంటలకు బోయిలపల్లిలో కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత ఉండాలి


ఉపాధి పనులను తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్

రొద్దం: ఉపాధి పనులను నాణ్యతగా చేయాలని ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ అన్నారు. సోమవారం మండలంలోని తురకలాపట్నం పంచాయతీ పరిధిలో జరుగుతున్న పనులను ఎంపీడీఓ పరిశీలించారు. కూలీల సంఖ్య, మస్టర్‌ను పరిశీలించారు. పనుల్లో నాణ్యత ఉంటేనే రోజుకు రూ. 272 కూలీ పడుతుందన్నారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

అబాకస్ విద్యార్థులకు కలరింగ్ పోటీలు


విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా అందజేస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్: స్థానిక సిప్ అబాకస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం కలరింగ్ పోటీలు, గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిప్ అబాకస్ నిర్వాహకులు మాలతి కిశోర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిప్ అబాకస్‌లో ఉన్న 11 లెవెల్స్ పూర్తి చేసిన 24 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టా అందజేశారు.

క్రీడలతోనే మానసికోల్లాసం


విన్నర్స్ కప్ ప్రదానం చేస్తున్న నాయకులు

లేపాక్షి: క్రీడలతో మానసిక ఉల్లాసం పొందవచ్చని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, వైస్ ఎంపీపీ అంజినరెడ్డి అన్నారు. ఈనెల 22న వైఎస్సార్‌సీపీ సచివాలయ కన్వీనర్ నిస్సార్ అహమ్మద్ సౌజన్యంతో ప్రారంభమైన వైఎస్సార్ టోర్నమెంట్ సోమవారం ఘనంగా ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో రంజాన్ పండుగ సందర్భంగా లేపాక్షిలోని ఆలోన్ బాయ్స్ జట్టుపై 11 స్టార్ జట్టు విజయం సాధించింది. అనంతరం విన్నర్, రన్నర్ జట్లకు, వైఎస్సార్‌సీపీ నాయకులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు గోపాలప్ప, అంజినరెడ్డి, చలపతి, ప్రసాద్, శంకరప్ప, శంకరరెడ్డి, జగన్, ఇర్ఫాన్, అన్సర్, ఖయ్యూం, ఆఫీజ్, కింగ్‌యూనస్, లక్ష్మినారాయణరెడ్డి, అంపియర్ తందీర్, ముజంమీర్ పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుల అరెస్ట్

పావగడ: పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని కడమలకుంటకు చెందిన మధు హత్య కేసులో మడకశిర మండలం ఎగువ రామగిరికి చెందిన ప్రధాన నిందితులు అనిత, ఆమె కుమారుడు సందీప్ ను స్థానిక పోలీసులు సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపారు. ఇంకా కొంత మంది నిందితులను మంగళవారం అరెస్ట్ చేసే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

గుడిబండ: సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని గుడిబండ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చిదానంద, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ కోదండరామిరెడ్డి సూచించారు. సోమవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో జ్వరాలతో బాధపడుతున్న వారి రక్తన మూనాలు సేకరించి పరీక్షించాలన్నారు. ఎంపీహెచ్ఈఓ శ్రీనివాస్‌మూర్తి, సూపర్‌వైజర్‌లు రాణి, వెంకటనారాయణ, రాజేష్, వైద్యసిబ్బంది, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

మడకశిర: మడకశిర మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం నిర్వహించే ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని స్థానిక మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి కోరారు. మలేరియా దినోత్సవం నిర్వహణపై ఆయన సోమవారం మున్సిపల్ అధికారులతో సమావేశమై చర్చించారు. మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్‌రావు, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ మంజుల తదితరులు పాల్గొన్నారు.


గుడిబండ: సీజనల్ వ్యాధుల నివారణపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రొళ్ల: మండల కేంద్రంలో మంగళవారం ఉదయం 10.30 గంటలకు నిర్వహించున్న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని మడకశిర మలేరియా సబ్ యూరనిట్ అధికారి కోదండరామిరెడ్డి కోరారు. సోమవారం స్థానిక సీహెచ్‌సీ ఆవరణలో ఆరోగ్య సిబ్బంది ప్రపంచ మలేరియా దినోత్సవం నిర్వహణపై సమీక్ష నిర్వహించారు

ఓఆర్ఎస్ ప్యాకెట్ల అందజేత

రొళ్ల: స్థానిక సీహెచ్‌సీ ఆరోగ్య సిబ్బంది సోమవారం ఉపాధి హామీ కూలీల కోసం ఎంపీడీఓ కార్యాలయ సిబ్బందికి ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందజేశానే. అధిక ఉష్ణోగ్రత వల్ల ఉపాధి కూలీలకు పని ప్రదేశాల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ఓఆర్ఎస్ ద్రావణం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి కోదండరామిరెడ్డి, ఎంపీహెచ్ఈఓ షమివుల్లా, సీహెచ్ఓ ఈశ్వరమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి

పెనుకొండ: విద్యార్థులు ఆంగ్లంపై పట్టు సాధించాలని పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నీలం రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. కళాశాలలో ప్రపంచ ఆంగ్ల భాషా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల రచయిత షేక్స్‌ఫియర్ జయంతి రోజున ఆంగ్లభాషా దినోత్సవం జరుపుకోవడం విశేషమన్నారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, అధ్యాపకులు చెన్నారెడ్డి, ఆంగ్ల అధ్యాపకులు రంగనాయకులు, గంగరాజు పాల్గొన్నారు.

తక్షణసాయం అందజేత


నగదు అందజేస్తున్న దృశ్యం

చిలమత్తూరు: కోడూరు పంచాయతీ కొడికొండ చెక్‌పోస్ట్‌లో ఉన్న అక్బర్ శనివారం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన విషయం తెలిసిందే. సర్పంచ్ మురళీమోహన్, ఎంపీటీసీ మంజునాథ్‌రెడ్డి, ఆదినారాయణ సోమవారం వైఎస్సార్ బీమా తక్షణసాయం కింద రూ.10 వేలు అందజేశారు. వెల్ఫేర్ అసిస్టెంట్ వరదరాజులు, వలంటీర్ దేవనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇద్దరికి గాయాలు

సోమందేపల్లి: నల్లగొంద్రాయనపల్లి క్రాస్ వద్ద జాతీయ రహదారిపై డివైడర్‌ను కారు ఢీ కొన్న ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. సోమవారం బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా నల్లగొంద్రాయనపల్లి క్రాస్ వద్దకు రాగానే ఆర్టీసీ బస్సు జాతీయ రహదారి దాటుతుండగా, అతి వేగంగా వచ్చిన కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొనిందని పోలీసులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ మురళీ తెలిపారు.

'జగనన్నే మా భవిష్యత్తు'కు అపూర్వ ఆదరణ

మడకశిర: నియోజకవర్గంలో జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాల పరిధిలో కూడా వైఎస్సార్‌సీపీ ప్రారంభించిన ఈమెగా పీపుల్స్ సర్వేలో ఇంత వరకు వేలాది కుటుంబాలు పాల్గొన్నాయని, వేలాది మంది ప్రజలు వైఎస్ జగన్‌కు మద్దతుగా మిస్డ్ కాల్స్ ఇచ్చారని తెలిపారు. స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లాలో సోమవారం నియోజకవర్గంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 15 రోజుల పాటు జరిగిన ఈసర్వేలో కోటి కుటుంబాలు పాల్గొన్నాయని, వైఎస్ జగన్ పాలనకు 79 లక్షల మిస్డ్ కాల్స్ వెళ్లాయని తెలిపారు. ఈమెగా సర్వేలో అద్భుతమైన ఫలితాలు వస్తుండడంతో ప్రతి పక్షాలు వణుకుతున్నాయన్నారు. ప్రతిపక్షాలు బలంగా ఉన్న ప్రాంతాల్లో కూడా కార్యక్రమానికి ప్రజలు అపూర్వ స్వాగతం పలుకుతున్నారని తెలిపారు. కులమతాలకతీతంగా ఈసర్వేలో ప్రజలు పాల్గొని వైఎస్‌జగన్‌కు మద్దతు పలుకుతున్నారన్నారు. నవరత్నాలను వందశాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగనదేనన్నారు. ప్రజలు తమ, పిల్లల భవిష్యత్ కోసం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌పై ఎంతో నమ్మకం పెట్టుకున్నారని తెలిపారు. మళ్లీ వైఎస్ జగన్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే ప్రజల అభిప్రాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కూడా వైఎస్ జగన్‌ను భారీ మెజార్టీతో గెలిపించడం ఖాయమని తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీనరసమ్మ, వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రామిరెడ్డి, ఎంపీపీ కవిత, జెడ్పీటీసీలు సరోజమ్మ, భూతరాజు, జేసీఎస్ కన్వీనర్లు నాగేంద్రయాదవ్,విక్రమ్,కార్పొరేషన్ డైరెక్టర్ నాగరాజు, వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు క్రిష్ణమూర్తి,జయరాజు, నాగేంద్ర, సత్యనారాయణరెడ్డి, యంజారేగౌడ్, జమ్మానిపల్లి మూర్తి, మంజునాథ్, బజ్జప్ప, అంజలి తదితరులు పాల్గొన్నారు.


మడకశిరలో జగనన్నే మాభవిష్యత్ కరపత్రాలను ప్రదర్శిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

హిందూపురం: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించడంతో పాటు అందుబాటులో ఉండి ప్రజల మన్ననలు పొందాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ సూచించారు. పట్టణంలోని 36, 37వ వార్డుల్లోని సచివాలయాలను సోమవారం ఆమె తనిఖీ చేశారు. ముందుగా రికార్డులు పరిశీలించారు. ఆమెమాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో సచివాలయ వ్యవస్థ ప్రతిష్టాత్మకమైనదని, ప్రజలు సచివాలయానికి విచ్చేసి అందిస్తున్న సమస్యల పట్ల తక్షణం స్పందించి పరిష్కరం చూపాలన్నారు. వార్డు వలంటీర్లు కేటాయించిన కుటుంబాలకు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను అచరణలో పెట్టాల్సిన బాధ్యత సచివాలయ కార్యదర్శులపై ఉందన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువజన విభాగ అధ్యక్షుడు లోకేష్ వాల్మీకి, వార్డు సచివాలయ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.


36వ వార్డులోని సచివాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఇంద్రజ

వంద శాతం టీకాలు వేసితీరాలి

- జిల్లా టీకాల కార్యక్రమ నిర్వహణ అధికారి కృష్ణయ్య

పరిగి: గర్భిణులు, బాలింతలకు, చిన్నపిల్లలకు సకాలంలో తప్పకుండా టీకాలు వేయాలని జిల్లా టీకా కార్యక్రమ నిర్వహణ అధికారి డాక్టర్ కృష్ణయ్య తెలిపారు. సోమవారం పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆస్పత్రిలో నిల్వ ఉన్న టీకాలు, శీతలీకరణ పెట్టె నిర్వహణ, తీరుతెన్నులు, రిజిష్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు స్వరూపరెడ్డి, నవీన, సురేష్‌కుమార్, కార్యలయ పరవేక్షణాధికారులు గోపి, రమణ, సీహెచ్ఓ వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.


రికార్డులను తనిఖీ చేస్తున్న కృష్ణయ్య

గవిరంగనాథుడికి పూలజ్యోతుల సమర్పణ


పూల జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న మహిళలు

హిందూపురం: మండలంలోని చలివెందుల గ్రామంలో వెలసిన లక్ష్మీ గవి రంగనాథ స్వామికి సోమవారం మహిళలు పూల జ్యోతులు సమర్పించారు.బ్రహ్మ రథోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం ఉదయం మూలవిరాట్‌కు పంచామృతాభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేపట్టారు. అలాగే గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున పూల జ్యోతులను తలపై ఎత్తుకుని మేళతాళాలతో ఊరేగింపుగా తరలి వచ్చి స్వామికి సమర్పించారు. అలాగే రాత్రి లక్ష్మి, రంగనాథస్వామి ఉత్సవమూర్తులను పల్లకీలో కొలువుదీర్చి కల్యాణోత్సవం నిర్వహించారు. మంగళవారం ప్రత్యేక పూజలతోపాటు రథోత్సవం చేపట్టి అన్నదానం చేస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అక్రమాలతోనే అంగన్‌వాడీ కార్యకర్త తొలగింపు

గోరంట్ల: బూగానిపల్లికి చెందిన అంగన్‌వాడీ టీచర్ భారతి తొలగింపు విషయంలో ఎమ్మెల్యే శంకరనారాయణకు ఏమాత్రం ప్రమేయం లేదని జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ పాటూరి శంకరరెడ్డి పేర్కొన్నారు. సోమవారం బూగానిపల్లిలో జరిగిన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకరనారాయణపై మహిళ ఆక్రోశం వెల్లగక్కిందని సోషల్ మీడియలో వచ్చిన వార్తలు అవాస్తవమన్నారు. అంగన్‌వాడీ కార్యకర్త అక్రమాలకు పాల్పడుతుండడంతో ఆశాఖ అధికారులు విచారించి, తొలగించారన్నారు. భారతి భర్త రవీంద్రప్పకు వైఎస్సార్‌సీపీకి ఏమాత్రం సంబంధం లేదన్నారు. రవీంద్రప్ప 2019 ఎన్నికల అనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో టీడీపీ మద్దతుదారుకు సహకరించినట్లు తెలిపారు.

పంచాయతీరాజ్ వ్యవస్థతోనే గ్రామీణాభివృద్ధి


చిలమత్తూరు కొడికొండ సర్పంచ్ లక్ష్మిదేవమ్మను అభినందిస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు


సర్పంచ్‌లను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందిస్తున్న అధికారులు


మడకశిర: పంచాయతీరాజ్ దినోత్సవంలో మాట్లాడుతున్న కవిత

మడకశిర: పంచాయతీరాజ్ వ్యవస్థతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కవిత పేర్కొన్నారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా మండల ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. పంచాయతీరాజ్ వ్యవస్థ గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నదని తెలిపారు. మండలంలో మంచి ఫలితాలు సాధించిన 8 గ్రామ పంచాయతీల సర్పంచులు ,గ్రామ కార్యదర్శులను ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ సోనిబాయి, ఏఓ నరసింహామూర్తి, జెడ్పీటీసీ సరోజమ్మ, వైస్ ఎంపీపీలు మూర్తి, శ్రీరామరెడ్డి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మడకశిరరూరల్: మండలంలోని చందకచెర్లు, గౌడనహళ్లి, అమిదాలగొంది, ఛత్రం, సీ కొడిగేపల్లి, మణూరు, బుళ్లసముద్రం, కదిరేపల్లి, వైబీహళ్ళి, జీవీపాళ్యం పంచాయితీలకు ఉత్తమ ప్రతిభా పురస్కారాలను సర్పంచులు దక్కించుకున్నారు. చెందకచెర్లు సర్పంచ్ ప్రభావతిబాయి ఏడు పురస్కారాలను కైవసం చేసుకున్నారు.

అమరాపురం: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ ఈరన్న మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయి అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎంపీడీఓ మునిస్వామి, అధికారులు పాల్గొన్నారు.

మడకశిర (అగళి): అగళి ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీరాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎంపీపీ రేణుక, ఎంపీడీఓ నరేంద్రకుమార్ పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాధాన్యతను వివరించారు. మంచి ఫలితాలు సాధించిన గ్రామ పంచాయతీలకు ప్రశంసాపత్రాలను అందించారు. ప్రజాప్రతినిధులు, ఏఓ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా మధూడిలో సర్పంచు శివకుమార్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్ దినోత్సవం జరిగింది.

రొళ్ల: మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రామారావు పంచాయతీరాజ్ చట్టం గురించి ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈఓఆర్డీ క్రిష్టప్ప, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఎంపీపీ గీత పంచాయితీ రాజ్ ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం సర్పంచ్‌లకు అవార్డులను అందజేసారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివశంకరప్ప, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, మాజీ ఎంపీటీసీ రామ్మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో పాలన సులభతరం

పరిగి/గోరంట్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గ్రామ స్థాయిలో పాలన సులభతరమైందని అధికారులు, ప్రజాప్రతినిధులు తెలిపారు. సోమవారం 30వ జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ సరస్వతి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. హొన్నంపల్లికి 6, విట్టాపల్లికి 7, శిరేకోళంకు 4 ఎర్రగుంటకు 3, పైడేటికి 2, కొడిగెనహళ్లి, బీచిగానిపల్లి, మోదా, పరిగి పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున ఆయా విభాగాల్లో ప్రశంసా పత్రాలు అందినట్లు ఎంపీడీఓ తెలిపారు. అనంతరం సర్పంచ్‌లు మంజునాథ్‌రెడ్డి, బాలు, దిలీప్, లక్ష్మీదేవి, నాగమ్మ, ప్రభాకర్, సరస్వతిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈఓ లక్ష్మీదేవి, ఏఓ విజయభారతి, హౌసింగ్ ఏఈ సునీత, ఈఓఆర్డీ చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ హిమబిందు, ఎంపీటీసీలు మారుతీరెడ్డి, చిక్కన్న, కోఆప్షన్ మెంబర్ సలీం, నరసింహారెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

- గోరంట్ల మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ ప్రమీల అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం జరిపారు. మండల స్థాయిలో వివిధ పంచాయతీలకు ఆయా రంగాల్లో సాధించిన ప్రగతి ఆధారంగా మందలపల్లి, గోరంట్ల, మల్లాపల్లి పంచాయతీలకు అవార్డులు అందించారు. వడిగేపల్లి , మలసముద్రం, కరావులపల్లి తండా గ్రామ పంచాయతీలకు మహిళా స్నేహ సంబంధాలు కలిగిన పంచాయతీలుగా గుర్తించి అవార్డులు అందజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు పౌలే జయరాంనాయక్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఈఓఆర్డీ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం టౌన్: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు, పీఆర్ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది నడుమ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ నరేంద్ర మాట్లాడుతూ పంచాయతీ రాజ్ దినోత్సవ ఆవశ్యకతను వివరించారు. గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడ్డాలన్నారు. అనంతరం మండలంలో వివిధ అంశాల్లో అభివృద్ధి కనబరిచిన పంచాయతీలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ నటరాజ్, సీనియర్ అసిస్టెంట్ విజయభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

లేపాక్షి: లేపాక్షి మండలంలోని 12 గ్రామ సచివాలయాల్లో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, ఎంపీడీఓ నరసింహనాయుడు, జెడ్పీటీసీ శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, నీలావతి, సర్పంచ్ ఆదినారాయణ, నాయకులు ప్రభాకర్, అంజినరెడ్డి, శంకరరెడ్డి, శంకరప్ప, లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.. ఈ సందర్భంగా 9 మంది ఉత్తమ సర్పంచ్‌లకు అవార్డులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనూష, ఎంపీటీసీ జగన్‌మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బయప్ప, డీటీ హనుమంతు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు రాఘవేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు..

జిల్లాస్థాయి అవార్డు అందుకున్న కొడికొండ సర్పంచ్

మండలంలోని కొడికొండ పంచాయతీ సర్పంచ్ లక్ష్మీదేవమ్మ జిల్లా స్థాయిలో ప్రశంశా పత్రాన్ని అందుకున్నారు..ఈ మేరకు సర్పంచ్‌ను జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు ఘనంగా సత్కరించారు. అలాగే పంచాయతీ కార్యదర్శి నాగరాజును కూడా సన్మానించారు.

వాసవీమాత జయంత్యుత్సవాలు

హిందూపురం: వాసవీ కన్యకాపరమేశ్వరీదేవి జయంతిని పురస్కరించుకుని సోమవారం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, కార్యదర్శి శ్రీకాంత్ తెలిపారు. తొలిరోజు తెల్లవారుజామున నగర సంకీర్తన, 30వ తేది ఉదయం 9 గంటలకు ఆర్యవైశ్యులంతా వాహన ర్యాలీలో పాల్గొంటారన్నారు.

జోరుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం

పావగడ: తాలూకాలోని వళ్లూరు, తిరుమణి గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెచ్‌వీ వెంకటేశ్ సోమవారం జోరుగా ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపడుతుందని, స్థానిక జేడీఎస్ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. మానం వెంకటస్వామి, ఎగువపల్లి నాని తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పట్టణంలో జరిగిన ప్రచారానికి ఏఐసీసీ పరిశీలకుడు కుల్‌దీప్‌సింగ్ హాజరయ్యారు.

ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు

పావగడ: స్థానిక ఎస్సీ రిజర్వ్‌డ్ విధాన సభ క్షేత్రం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ సోమవారం ముగిసింది. మొత్తం 16 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఐదుగురు నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. ఇక మిగిలిన 11 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. కృష్ణనాయక్(బీజేపీ), కేఎం తిమ్మరాయప్ప(జేడీఎస్), ఎస్ రామాంజినప్ప(ఆప్), హెచ్‌వీ వెంకటేశ్ (కాంగ్రెస్), టి హనుమంతరాయ(బీఎస్పీ), సీఎన్ నరసింహరాజు(కర్ణాటక రాష్ట్ర సమితి), నేరళకుంటె నాగేంద్ర కుమార్(కళ్యాణ రాజ్య ప్రగతి), బీటీ రామసుబ్బయ్య(భారతీయ బహుజన క్రాంతి దళ), వి గోవిందప్ప (స్వతంత్ర), నాగరాజప్ప(స్వతంత్ర), శ్రీనివాసపుర శ్రీనివాసబాబు(స్వతంత్ర) అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఆర్వో అతిక్ పాషా తెలిపారు.